క్లుప్తంగా

స్వమిత్వ సర్వే పరిశీలన



సర్వేను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

సోమందేపల్లి: మండల కేంద్రమైన సోమందేపల్లిలోని పాత ఊరులో జరుగుతున్న సమిత్వ సర్వేను జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మంగళవారం పరిశీలించారు. ప్రతి ఇంటిని సర్వేచేసి గ్రామ కంఠం భూముల్లో ఇళ్లు నిర్మించి ఉంటే గుర్తించాలన్నారు. సర్వే ప్రక్రియ పూర్తయిన అనంతరం స్థలాలకు సంబంధించి అన్ని హక్కులు యజమానులకు కల్పిస్తామని జేసీ పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల్లో స్వమిత్వ సర్వే వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములు, పొరంబోకు, ఇతర స్థలాలు గుర్తించి రికార్డులో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ ఆనంద్ కుమార్, ఇన్‌చార్జ్ తహసీల్దార్ మారుతి, ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ, జూనియర్ అసిస్టెంట్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



రాష్ట్రసాయికి ఎంపికైన విద్యార్థినితో ఉపాధ్యాయులు

రొద్దం: మండల పరిధిలోని కోగిర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న శ్రావణి సీనియర్ సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం హరి కిరణ్, పీఈటీ మహేశ్ తెలిపారు. ఈనెల 25న అనంతపురం ఆర్డీటీ స్టేడియంలో నిర్వహించిన సీనియర్ బాలికల ఎంపికలో ఉత్తమ ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. ఈనెల 30, 31న గుంటూరులో జిల్లా సత్తెనపల్లిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో శ్రావణి పాల్గొంటుందని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థిని ఎంఈఓ అరవింద్, ఉపాధ్యాయుల బృందం అభినందించింది.

వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు తోడుంటాం



మలుగూరులో శివన్నతో మాట్లాడుతున్న వేణురెడ్డి

చిలమత్తూరు: వైఎస్సార్‌సీపీ నాయకులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని ఆ పార్టీ నేత వేణురెడ్డి అన్నారు. మంగళవారం ఆయన హిందూపురం రూరల్ మండలంలోని మలుగూరుకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు శివన్నను కలిసి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రామ్మూర్తి, వార్డు ఇన్‌చార్జులు అంబేడ్కర్ నవీన్, నరసింహులు, వరుణ్‌రెడ్డి, బండి రాము, సానె రంగారెడ్డి, శ్రీకాంత్, నారాయణప్ప, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

అవయవ దానం గొప్పది



అవయవదానంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పరిగి: దానాల్లోకెల్లా అవయవాల దానం మహా గొప్పదని రోటరీ క్లబ్ అధ్యక్షుడు కళ్యాణ్‌కుమార్ తెలిపారు. మండలంలోని సేవా మందిరం ఏఎం లింగణ్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం అవయవదానంపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రోటేరియన్ గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ అవయవ దానం వల్ల మనిషి మరణానంతరం మరొకరికి జీవితాన్ని ప్రసాదించే గొప్ప అవకాశముంటుందన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు రామలింగప్ప, పీడీ బూషణ్, రోటరీ క్లబ్ ప్రతినిధులు పవిత్ర, ఓబులకొండయ్య పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో నాయకులు

అమరాపురం: మండల పరిధిలోని ఆలదపల్లికి చెందిన దిబ్బన్న, నగేష్ కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. మంగళవారం వైఎస్సార్‌సీపీ పంచాయతీ అధ్యక్షుడు రవి ఆధ్వర్యంలో వారు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత అభివృద్ధి జరగలేదని, ఉన్న పథకాలకు కొత్త పేర్లు పెట్టడమే తప్ప హామీలు నెరవేరలేదన్నారు. అందుకే తాము టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరామన్నారు. స్థానిక సర్పంచ్ గిరిజమ్మ, ఎంపీటీసీ కెంచప్ప సమక్షంలో పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కృష్ణమూర్తి, యోగేష్, తదితరులు పాల్గొన్నారు.



హిందూపురం: చెరకు గడల అమ్మకాలు



హిందూపురం: ఆ విగ్రహం బాగుందని తండ్రికి చూపుతున్న బాలిక



కిటకిటలాడుతున్న హిందూపురం మార్కెట్ ప్రాంతం

ఆకట్టుకుంటున్న విద్యా గణపతి



హిందూపురం: పట్టణంలోని చిన్నమార్కెట్ వద్ద సాయి టెంపుల్ సభ్యులు సురేఖ ఇంటి వద్ద చిన్నారులతో కలిసి ఆకట్టుకునే చిన్నగణపతి, చిట్టి ఎలుకలు బొమ్మలు తయారు చేశారు. మంగళవారం గౌరి పూజ సందర్భంగా గౌరిదేవి ప్రతిమను కొలువుదీర్చి పూజలు చేశారు. అలాగే పక్కనే గణేశుడు టీచర్‌గా విద్యాబుద్ధులు చెబుతుండగా ఎలుకలు చదువుకుంటున్నట్లు ఉన్న ప్రతిమలు ఆకర్షణగా నిలిచాయి.



రొళ్లలో లంబోదరుడి విగ్రహాన్ని తరలిస్తున్న కమిటీ సభ్యులు

చవితి సందడి షురూ..

గణేశ్ ఉత్సవాల నిర్వహణకు ఊరూ వాడా సిద్ధమయ్యాయి. వినాయక చవితిని పురస్కరించుకొని బొజ్జ గణపయ్య విగ్రహాలను వీధి వీధినా ప్రతిష్ఠించేందుకు యువకులు పోటీపడుతున్నారు. ఇప్పటికే మంటపాలు అలంకరణలు పూర్తి చేశారు. దీనికి తోడు ప్రజలు కూడా భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకునేందుకు పూజా సామగ్రి కొనుగోలుకు తరలిరావడంతో హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గంలోని ప్రధాన రహదారులన్నీ సందడిగా మారాయి. పండ్లు, పూలు, గణేశ్ విగ్రహాలు, నిత్యావసర దుకాణాలన్నీ కిటకిటలాడాయి. అయితే అన్ని ధరలు ఆకాశాన్నంటడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. తప్పనిసరి పరిస్థితుల్లో కొనుగోలు చేశారు. – సాక్షిబృందం




అమరాపురంలో ముస్తాబైన వినాయక మంటపం



అమరాపురంలో లోగో బెలూన్‌ను ఎగురవేస్తున్న దృశ్యం



పెనుకొండ నుంచి గణేశ్ విగ్రహాన్ని తరలిస్తున్న దృశ్యం



పావగడ: ట్రాక్టర్‌లో మహా గణపతి ప్రతిమను తరలిస్తున్న దృశ్యం



అమరాపురం: గణపతి ప్రతిమను ఆటోలో తీసుకెళ్తున్న దృశ్యం

దివ్యాంగుల పింఛన్లు పునరుద్ధరించాలి

చిలమత్తూరు: తొలగించిన దివ్యాంగుల పింఛన్లను కూటమి ప్రభుత్వం పునరుద్ధరించాలని సీపీఎం జిల్లా నాయకుడు ప్రవీణ్‌కుమార్, జిల్లా కార్యదర్శి వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఎంపీడీఓ రమణమూర్తికి వారు వినతి పత్రం అందజేశారు. పింఛన్ నిలిపివేత కారణంగా ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

రొద్దం: రాజకీయాలతో అర్హులైన వికలాంగుల పింఛన్లు రద్దు చేసి వారికి అన్యాయం చేస్తున్నారని సీపీఎం మండల కార్యదర్శి ఫక్రోద్దీన్ విమర్శించారు. పింఛన్ల తొలగింపుపై మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓకు వినతిపత్రం సమర్పించారు. వెంటనే పింఛన్లు పునరుద్ధరించాలన్నారు.



పెనుకొండ నగర పంచాయతీ కార్యాలయంలో వినతిపత్రం అందిస్తున్న నాయకులు

పెనుకొండ: తొలగించిన దివ్యాంగుల పునరుద్ధరించాలని సీపీఎం నాయకులు హరి నగర పంచాయతీ అధికారులకు మంగళవారం వినతిపత్రం అందించారు. పట్టణంలో 53 మంది పింఛన్లు తొలగించారని, వెంటనే పునరుద్ధరించాలన్నారు. లేకపోతే ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందన్నారు.

నూతనోత్సాహంతో పనిచేయండి

- నూతన కమిటీలకు వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప సూచన

గుడిబండ: నూతన కమిటీ సభ్యులు నూతనోత్సాహంతో కలసికట్టుగా పనిచేయాలని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప పార్టీ శ్రేణులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని మోరబాగల్‌లో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ గ్రామ గ్రామానా వైఎస్సార్‌సీపీ కోసం ప్రాణాలిచ్చే కార్యకర్తలు ఉన్నంత వరకూ వైఎస్సార్‌సీపీకి ఏమీ కాదన్నారు. గ్రామ బూత్ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకూ వైఎస్సార్‌సీపీని మరింత వ్యవస్థీకృతంగా నిర్మించాలన్నారు. గ్రామ బూత్ కమిటీలతో పాటు అనుబంధ విభాగాలను గ్రామంలో కార్యకర్తలే ఏర్పాటు చేయాలన్నారు. నూతన గ్రామ కమిటీల ద్వారా కార్యకర్తలకు నూతన ఉత్తేజం రావాలని, చంద్రబాబు ఇచ్చిన అమలు కాని హామీలను ఇంటింటికీ వెళ్లి వివరించాలన్నారు. మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మాయలోపడేసి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వాన్ని నిలదీద్దామని, నినదిద్దామని పిలుపునిచ్చారు. ఏడాదంతా సీఎం చంద్రబాబు ప్రజలను వెన్నుపోటు పొడుస్తూ పాలన సాగించారని మండిపడ్డారు. జగన్ అంటే నమ్మకం, చంద్రబాబు అంటే మోసమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్, సర్పంచ్ తిప్పేస్వామి, నాయకులు రామకృష్ణ, మంజునాథ్, ఉమాదేవి, గోపాలప్ప, సతీష్, భూతరాజు, రమేష్, మారన్న, రాజన్న, తిప్పేస్వామి, గోవిందప్ప, భూతన్న, తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు అధిక ధరకు విక్రయిస్తే చర్యలు



మడకశిరలో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

అగళి: మండలంలోని అగళి, మధూడి ఎరువుల షాపులను స్థానిక తహసీల్దార్ సుబ్బారావు, ఏఓ నాగరాజు, ఎస్ఐ వీరేష్ మంగళవారం తనిఖీ చేశారు. ఎరువుల ప్రభుత్వం నిర్దేశించిన రేటుకే అమ్మాలని, అధిక రేటుకు విక్రయిస్తే తెలిస్తే లైసెన్స్ రద్దు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రొళ్ల: మండల కేంద్రంలోని వివిధ ఫర్టిలైజర్ షాపులను ఏఓ వెంకటబ్రహ్మం మంగళవారం తనిఖీ చేశారు. తొలుత ఆయా షాపులో రికార్డులు పరిశీలించి స్టాకు, సేల్స్ వివరాల పై ఆరా తీశారు. నిబంధనల మేరకు మాత్రమే ఎరువులు, ఔషదాలు విక్రయించాలని సూచించారు.

మడకశిర: పట్టణంలోని ఎరువుల దుకాణాలను అధికారులు మంగళవారం తనిఖీ చేశారు. ఇన్‌చార్జ్ తహసీల్దార్ హసీనా సుల్తానా, ఏఓ తిమ్మప్ప, టౌన్ సీఐ నగేష్ తదితరులు ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి స్టాక్‌ను పరిశీలించారు. ప్రధానంగా పొటాష్, డీఏపీ, కాంప్లెక్స్, యూరియా తదితర ఎరువులు ఎంత మేరకు నిల్వ ఉన్నాయో డీలర్లను అడిగి తెలుసుకున్నారు.

మారెమ్మకు ప్రత్యేక పూజలు

గుడిబండ: పట్టణ సమీపంలో వెలసిన తుమ్మల మారెమ్మ ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చనలు చేశారు. అనంతరం వెండి, బంగారు ఆభరణాలతో పాటు వివిధ రకాల పూలతో అలంకరించి, మహా మంగళారతి ఇచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

పండుగను ప్రశాంతంగా జరుపుకోండి

అమరాపురం: మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ ఇషాక్‌భాషా ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. మంటపం ఏర్పాటు చేసేవారు తప్పని సరిగా అనుమతి పొందాలని సూచించారు.

వడ్రపాళ్యంలో కార్డెన్ సెర్చ్

మడకశిర: పట్టణంలోని వడ్రపాళ్యంలో మంగళవారం పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. స్థానిక సీఐ నగేష్ ఆధ్వర్యంలో పోలీసులు అనుమానితులను ఇళ్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ స్థానికులతో సమావేశమై పలు సూచనలు చేశారు. చట్ట వ్యతిరేక పనులకు దూరంగా ఉండాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

ఫ్రీడం ప్లాన్ సద్వినియోగం చేసుకోండి

హిందూపురం: స్వాతంత్ర్య దినోత్సవాలను పురస్కరించుకొని బీఎస్ఎన్ఎల్ అందరికీ ఎంతగానో ఉపయోగపడేలా ఫ్రీడమ్ ప్లాన్‌ను తెచ్చిందని బీఎస్ఎన్ఎల్ హిందూపురం డివిజనల్ ఇంజనీర్ అబ్బాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫ్రీడమ్ ప్లాన్ ద్వారా రోజుకు 2 జీబీ డేటా, 100 ఎస్ఎంఎస్‌లు, వాయిస్ కాల్స్ అందుబాటులో తెచ్చామన్నారు. యాక్టివేషన్ చేసిన రోజు నుంచి నెల రోజుల పాటు కేవలం రూ.1 కే లభిస్తున్నట్లు వెల్లడించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సంక్షిప్త సమాచారం

తీసుకుంటామన్నారు.

'108'కు స్థలం కేటాయించండి



తహసీల్దార్ వినతిపత్రం అందజేస్తున్న 108 సిబ్బంది

గోరంట్ల: 'మండల ప్రజలకు 20 ఏళ్లుగా 108 ద్వారా వైద్యసేవలు అందిన్నాము. అయితే 108 వాహనం నిలుపుకోవడానికి శాశ్వత స్థలంతో పాటు మందులు నిలువ ఉంచుకోవడానికి కార్యాలయం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాము. ప్రభుత్వం వెంటనే స్థలం కేటాయించి కార్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకోండి'. అని 108 సిబ్బంది తహసీల్దార్ మారుతీకి మంగళవారం వినతి పత్రం అందజేశారు. స్పందించిన తహసీల్దార్ మెడికల్ ఆఫీసర్‌తో చర్చించి ప్రభుత్వాస్పత్రి ప్రాంగణంలో 108 వాహనం నిలుపుకునేందుకు, మందులు నిలువ ఉంచుకునేందుకు చర్యలు, విశ్రాంతి తీసుకోవడానికి కార్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. 108 సిబ్బంది నాగేంద్ర, నరసింహులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాల ప్రాధాన్యతపై అవగాహన

మడకశిరరూరల్: విద్యార్థులు చదువుతో పాటు మట్టి వినాయక విగ్రహాల ప్రాధాన్యతపై అవగాహన పెంచుకోవాలని హెచ్‌ఎం సుకన్య తెలిపారు. గుండుమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం హెచ్‌ఎం సుకన్య విద్యార్థులచే తయారు చేయించి వినాయక ప్రతిమలను ప్రదర్శించారు. విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌లో తయారు చేసిన విగ్రహాలను నిమజ్జనం చేయటం ద్వారా కాలుష్యంతో పాటు అనేక అనర్థాలు కలుగుతాయన్నారు. పర్యావణాన్ని కలుషితం చేసే విగ్రహాల కన్నా పర్యావరణహిత మట్టి విగ్రహాలను వాడటం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని వివరించారు. కార్యక్రమంలో ఎన్‌జీసీ కోఆర్డినేటర్ చంద్రమోహన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏపీజీబీ మేనేజర్‌గా చేతన్

రొళ్ల: స్థానిక ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనేజర్‌గా కేఎస్ చేతన్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు సిబ్బంది పూలమాలలు వేసి సాదరంగా ఆహ్వానించారు. అలాగే బదిలీపై వెళ్తున్న మేనేజర్ నాగరమణ, ఫీల్డ్ ఆఫీసర్ రవికుమార్‌లను సన్మానించారు.

కేబుల్ చోరీ

చిలమత్తూరు: మండల పరిధిలోని పలగలపల్లి పంచాయితీ నేసేవాండ్లపల్లి గ్రామంలో పంచాయతీ బోరు బావికి సంబంధించిన కేబుల్ వైరును దొంగలు ఎత్తుకెళ్లినట్లు సర్పంచ్ శంకర్‌రెడ్డి పేర్కొన్నారు. మోటారు రిపేరీ కావడంతో సోమవారం ఉదయం రిపేరీకి తీసుకువెళ్లారు. తిరిగి వచ్చి మోటారును అక్కడే ఉంచి సాయంత్రం కావడంతో తిరిగి వెళ్లారు. మంగళవారం ఉదయం వెళ్లి చూసే సరికి అక్కడ 300 మీటర్ల వైరును ఎత్తుకెళ్లారన్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మడకశిర: పట్టణంలోని ఎస్‌వైటీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న కామర్స్, హిస్టరీ, హిందీ, పీఈటీ అతిథి అధ్యాపక పోస్టులకు అర్హులైన అభ్యర్థులు ఈనెల 31లోగా దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ఒక ప్రకటనలో సూచించారు. ఆయా సబ్జెక్టులకు సంబంధించిన పీజీ కోర్సుల్లో 55 శాతం మార్కులు సాధించిన అభ్యర్థులు అర్హులన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సెప్టెంబర్ 5న మౌఖిక పరీక్ష నిర్వహిస్తామన్నారు.

వన్‌స్టాఫ్ సెంటర్ సేవలపై అవగాహన

పెనుకొండ: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం వన్‌స్టాఫ్ సెంటర్ సేవలపై ప్రిన్సిపాల్ సుదర్శన్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. పట్టణంలోని కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కేస్ వర్కర్, బేటీ బచావో, బేటీ పడావో, హెల్ప్ లైన్, పోక్సో తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. అధ్యాపకులు విజయలక్ష్మి, శ్రీకళ, స్రవంతి, జయప్రకాష్, శివణ్ణ, రవికుమార్, శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

మల్బరీ సాగుతో ఆదాయం

అగళి: మల్బరీ తోటల పెంపకంతో రైతులకు అధిక లాభాలు వస్తాయని సిరికల్చర్ శాస్త్రవేత్త డాక్టర్ రమ్య , సిరికల్చర్ జేడీ శోభరాణి, డైరెక్టర్ మురళీకృష్ణ పేర్కొన్నారు. మండల పరిధిలోని దాసేగౌడనపల్లిలో మంగళవారం పట్టు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. నిత్యం పని చేసే చిన్న, సన్నకారు రైతులకు పట్టు పరుగుల పెంపకం ఎంతో అనుకూలంగా ఉంటుందన్నారు.తక్కువ పెటుబడితో ఏడాది అంతా పంటను తీసుకోవచ్చన్నారు.



గుడిబండ: ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మహిళలు, భక్తులు



అమరాపురంలో పూజలు చేస్తున్న మహిళలు

మంగళ గౌరీ నమోస్తుతే !

గుడిబండ/అమరాపురం/పావగడ: గుడిబండ మండలం ఫళారం, మండల కేంద్రమైన అమరాపురం, పావగడ పట్టణాల్లో మహిళలు పెద్ద ఎత్తున మంగళ గౌరీ పూజను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వివిధ రకాల పూలు, ఆకులతో ప్రత్యేకంగా అమ్మవారికి పూజలు చేశారు. అమ్మవారి కథను చదివి వినిపించారు. ఆయా ప్రాంతాల్లో మహిళా భక్తులకు పసుపు కుంకుమ, గాజులు అందించారు.